క్లుప్తంగా

అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు హాజరు కావాలి



దేవరుప్పుల: రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి నేడు అన్ని వర్గాల ప్రజలు హాజరు కావాలని విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ అధ్యక్షుడు భాషిపాక యాదగిరి ఆదివారం కోరారు. సోమవారం(నేడు) ఉదయం 9:00 గంటలకు అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సోమనర్సయ్య, పరుశరాములు, ఐలుమల్లు, యాదగిరి, ఎల్లేష్ తదితరులు ఉన్నారు.

జయప్రదం చేయండి

మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నేడు తలపెట్టిన అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ ఆదివారం కోరారు. ఉదయం 9 గంటలకు సకాలంలో ఆయా గ్రామాల పార్టీ శ్రేణులు హాజరు కావాలని తెలిపారు.

ప్రజలకు వారధిలా పనిచేయాలి



కొడకండ్ల: ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ యూత్ నాయకులు వారధిలా పనిచేయాలని పాలకుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్‌నాయక్ కోరారు. ఆదివారం పెద్దబాయితండాలో నిర్వహించిన యూత్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ చేస్తున్న ప్రజాపాలనతో తమ ఉనికి ప్రశ్నార్థకంగా మారుతుందనే భయంతో ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయన్నారు. ఇలాంటి విమర్శలను యూత్ నాయకులు ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని తెలిపారు. పార్టీ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలు వినియోగించుకునేలా యూత్ నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సొసైటీ డైరెక్టర్ పుల్సింగ్, మాజీ ఎంపీటీసీ రాంకోటి, నాయకులు మహేష్, లక్‌పతి, యాకూబ్, కుమార్, తిరుపతి, సంతోష్, అనీల్, కిష్టూ, కిషన్, సీతారాం, రవిందర్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తికి గాయాలు



గాయపడిన భాస్కర్

జఫర్‌గఢ్: సర్వీస్ వైరు పెట్టేందుకు విద్యుత్ స్తంభం ఎక్కిన వ్యక్తి విద్యుత్ షాక్ గురై తీవ్ర గాయాల పాలైన సంఘటన జఫర్‌ఘడ్ మండల కేంద్రం ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. జఫర్‌ఘడ్ గ్రామ శివారు వడ్డే గూడెం గ్రామానికి చెందిన తాటికాయల భాస్కర్ గత కొన్నేళ్ల నుంచి ఓబులాపూర్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో కట్టర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా సబ్ స్టేషన్ పరిధిలో నల్లబండ సమీపాన విద్యుత్ సంబంధించిన సర్వీస్ వైర్ పెట్టేందుకు తోటి సిబ్బందితో కలిసి భాస్కర్ విద్యుత్ స్తంభం పైకి ఎక్కాడు. విద్యుత్ లైనుకు సంబంధించిన ఎల్‌సీ తీసుకున్నప్పటికీ సర్వీస్ వైరు పెడుతున్న సమయంలో మరో ఫీడర్‌కు సంబంధించిన విద్యుత్ లైన్ తాకడంతో భాస్కర్ విద్యుత్ షాక్ గురయ్యాడు. దీంతో చేయి, నడుముకు గాయాలు కావడంతో అక్కడే ఉన్న విద్యుత్ సిబ్బంది చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తీసుకెళ్లారు. ప్రాథమిక చికిత్స అనంతరం వరంగల్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

విద్యుదాఘాతంతో 10 గొర్రెల మృతి



రఘునాథపల్లి: లక్ష్మితండాలో శనివారం రాత్రి విద్యుదాఘాతంతో 10 గొర్రెలు మృతి చెందాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బానోతు దేవ్ గొర్రెలను మేపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. రోజు మాదిరిగానే శనివారం సాయంత్రం జీవాలను పాకలో వదిలాడు. అప్పటికే గ్రామంలోని ట్రాన్స్ ఫార్మర్ ఎర్త్ తెగిపోవడంతో ఇళ్లకు షాక్ వచ్చింది. దీంతో కొట్టంలో విద్యుదాఘాతం రావడంతో గొర్రెలు మృతి చెందాయి. సంబంధిత అధికారులకు విషయం తెలిసినా పట్టించుకోకపోవడంతో తనకు రూ.1.30 లక్షలు నష్టం జరిగిందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

ఊపందుకున్న 'ఉపాధి'

- రోజురోజుకూ పెరుగుతున్న కూలీల సంఖ్య
- వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్



కొడకండ్ల: మండలంలోని గ్రామాల్లో ఉపాధిహామీ పనులు ఊపందుకున్నాయి. వేసవి మొదలు కావడంతో మండలంలో దాదాపు రెండు వేల మంది కూలీలు ఉపాధి పనులకు ఉదయాన్నే వెళ్తున్నారు. వ్యవసాయ పనులకు సంబంధించి వరి కోతలు సాగుతుండటంతో ఇప్పుడిప్పుడే పనులు ఊపందుకొంటుండగా ఈ నెలాఖరు తర్వాత కూలీల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది.

మండలంలో 45 పనులు

కొడకండ్ల మండలంలో 21 గ్రామ పంచాయతీలు ఉండగా ప్రస్తుతం 45 ఉపాధి హామీకి సంబంధించిన పనులు జరుగుతున్నాయి. మండలంలో 5,270 జాబ్ కార్డులుండగా ప్రస్తుతం 1996 మంది కూలీలు పనులకు హాజరవుతుండగా పెద్ద ఎత్తున మొండ్రాయిలో 400, కొడకండ్లలో 210, ఏడునూతులలో 120 కూలీలు పనులకు హాజరవుతున్నారు. ఫార్మేషన్ రోడ్లు, ల్యాండ్ డెవలప్మెంట్, చేపల చెరువులు, గుట్ట చుట్టు కందకాలు, నీటి నిల్వ కుంటలు వంటి పనులు జరుగుతున్నాయి. ప్రభుత్వ కొత్త మార్గదర్శకాలకు అనుగుణంగా పూడికతీత పనులను స్వస్తి పలుకుతూ భూగర్భ జలాలు పెంపు, ఆస్తుల నిర్వహణ పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఉపాధి అవకాశాల మెరుగుకు చర్యలు తీసుకోవడంతోపాటు మెటీరీయల్ వర్క్స్ కింత గొర్ల, కోళ్ల, పశువుల షెడ్ల నిర్మాణం ఉపాధిహామీలో చేపడుతున్నారు.

వెంటనే బిల్లులు చెల్లించాలి



చేసిన పనులకు సంబంధించి బిల్లులు వెంటనే చెల్లించాలి. ఎండలు తీవ్రమైనందున ఉపాధి కూలీ రేటు పెంచడంతోపాటు పని ప్రదేశాల్లో తగిన వసతులు కల్పించాలి.

– ఎం.కుమార్, ఉపాధికూలీ, ఏడునూతుల

కొలతల ప్రకారం పనులు చేయాలి



మండలంలో ఉపాధి పనులు ఊపందుకున్నాయి. కొలతల ప్రకారం పనులు చేసి సరైన కూలి పొందాలి. ముఖ్యంగా ఎండల దృష్ట్యా కూలీలు ఉదయం, సాయంత్రం వేళల్లో పనులు చేసుకోవాలి. వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలి.

– కుమారస్వామి, ఏపీఓ

అంబేడ్కర్‌కు భారతరత్న ఇచ్చింది బీజేపీనే..

- మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్



బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న నర్సయ్యగౌడ్

జనగామ రూరల్: అంబేడ్కర్‌ను గౌరవించి భారతరత్న ఇచ్చింది బీజేపీనే అని భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. భారతరత్న, రాజ్యంగా నిర్మాత అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరుతూ.. బీజేపీ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బూర నర్సయ్య గౌడ్ హాజరై మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల్లో నెహ్రూ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ కమ్యూనిస్టులతో చేతులు కలిపి అంబేడ్కర్‌ని ఓడించడంలో కీలక పాత్ర పోషించిందని అన్నారు. 1954లో ఉపఎన్నికల్లో పోటీ చేసిన అంబేడ్కర్ ని ఓడించిందని.. అంబేడ్కర్‌కు చరిత్రలో ప్రాధాన్యత తగ్గించే కాంగ్రెస్ ప్రయత్నం చేసిందన్నారు. అటల్ బిహారీ వాజపేయి ప్రభుత్వం అంబేడ్కర్‌కు భారతరత్న ప్రదానం చేసిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు దశమంత రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.వి.ఎల్.ఎన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి, ఉడుగుల రమేష్, జిల్లా ప్రబారి కంసాని నందివర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్ యాదవ్, దేవరాయ ఎల్లయ్య, మహిపాల్, డాక్టర్ భిక్షపతి, లక్ష్మీనరసయ్య, అంజిరెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, రాజు నాయక్, అనిల్, నవీన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల సమ్మేళనం



ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

పాలకుర్తి: పాలకుర్తి మండలం ఈరవెన్ను గ్రామంలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2006–07 సంవత్సరం పదో తరగతి పూర్వవిద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సమ్మేళనంలో పాల్గొన్న నాటి విద్యార్థులు తాము చదువుకున్న రోజుల్లోని జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పాఠశాలకు బెంచీలను బహూకరించారు. తమ నేర్పిన గురువులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజాత, భాగ్యలక్ష్మి, బాలమల్లు, దయాకర్, రమేష్, కుమార్, యాదగిరి పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

- పీఏసీఎస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నరేందర్‌రెడ్డి

స్టేషన్‌ఘన్‌పూర్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని స్టేషన్‌ఘన్‌పూర్ పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్‌రెడ్డి, ఏఎంసీ చైర్‌పర్సన్ జూలుకుంట్ల లావణ్యశిరీష్‌రెడ్డి అన్నారు. మండలంలోని రంగరాయగూడెం, అక్కపెల్లిగూడెం గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ఆదివారం ప్రారంభించి, మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వరిధాన్యానికి సరైన మద్దతు ధర అందిస్తుందని, రైతులు దళారులకు విక్రయించి మోసపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలని సూచించారు. సెంటర్ల నిర్వాహకులు రైతులకు నీడ, తాగునీరు సౌకర్యం కల్పించాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన రిజిష్టర్లను సక్రమంగా నిర్వహించాలని చెప్పారు. పీఏసీఎస్ సీఈఓ మగ్దుంఅలీ, డైరెక్టర్లు చట్ల యాకయ్య, చింత ఎల్లయ్య, తోట అంజయ్య, యార రమేష్, ఏఈఓ రేష్మా కౌసర్, పీఏసీఎస్ సిబ్బంది మతిన్‌అలీ, ఎస్.రాజు, రాంప్రసాద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి ప్రభుత్వ కృషి

జఫర్‌గఢ్: రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్, పార్టీ మండల అధ్యక్షుడు నూకల ఐలయ్య పేర్కొన్నారు. ఐకేపీ ఆధ్వర్యంలో మండలంలోని తీగారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వైస్ చైర్మన్ నూకల ఐలయ్య ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఏపీఎం రవీందర్, మాజీ సర్పంచ్ గోనే జైపాల్‌రెడ్డి, నాయకులు గడ్డం రవీందర్, కలకోట అనిల్, గోపాల్, అశోక్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం...

బచ్చన్నపేట: గంగాపూర్, లింగంపల్లి గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో మహిళాసంఘం సభ్యులు ఆదివారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ మద్దికుంట రాధ, సీఈఓ బాలస్వామి, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



మహాసభలో మాట్లాడుతున్న ప్రవీణ్‌కుమార్

జనగామ రూరల్: భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగోని ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆదివారం పట్టణంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం జనగామ జిల్లా మూడో మహాసభలు సుద్దాల యాదగిరి అధ్యక్షతన ఏఐటీయూసీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రవీణ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ.. ప్రభుత్వం గత ఏడాది నుంచి హెల్త్ కార్డులు ఇవ్వడంలేదని లబ్ధిదారులకు క్లెయిమ్స్ అందక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ నెల 21, 22 తేదీల్లో శంషాబాద్‌లో నాలుగవ రాష్ట్ర మహాసభలు జరుపుకొని భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి కార్యచరణ రూపొందిస్తామని అన్నారు. అనంతరం జిల్లా గౌరవ అధ్యక్షుడు సీహెచ్ రాజారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో గత ఎనిమిది సంవత్సరాల నుంచి 400 మంది కార్మికుల బ్రాండెట్ క్లైమ్‌ల బ్యాంకుల్లో డబ్బులు పడినా.. ఇవ్వకపోవడం దారుణం అన్నారు. అనంతరం జిల్లా నూతన కమిటీ అధ్యక్షుడిగా సుద్దాల యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా ఆకుల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో పాతూరి సుగుణమ్మ, రావుల సదానందం, సీతారాములు, పాతూరి ప్రశాంత్, లింగాల రాములు, ఎడ్ల సోమనారాయణ, పాకాల స్వామి, స్వరూప, బోట్ల రమేష్, రేణు బాబు, తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షం.. తడిసిన ధాన్యం



లింగాలఘణపురం: మాణిక్యాపురంలో రాలిన మామిడికాయలు



కొడకండ్ల: లక్ష్మక్కపల్లిలో..



జఫర్‌గఢ్: తమ్మడపల్లి (జి)లో తడిసిన ధాన్యం



దేవరుప్పుల : సీత్యతండాలో..



పాలకుర్తి టౌన్: వావిలాలలో పడిన వడగండ్లు

జిల్లా వ్యాప్తంగా ఆదివారం కురిసిన అకాల వర్షం వివిధ పంటలు సాగు చేస్తున్న రైతన్నలకు తీవ్రంగా నష్టం కల్గించింది. వేగంగా వీచిన గాలులకు మామిడి తోటల్లో కోతకు సిద్ధంగా ఉన్న కాయలు రాలిపోయాయి. వరి పంట నేలవాలింది. ఇప్పటికే కోసి ఆరబోసిన ధాన్యం పలుచోట్ల వాన నీటిలో కొట్టుకుపోగా పలుచోట్ల పూర్తిగా తడిసింది.

–సాక్షి నెట్‌వర్క్

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత



నర్మెట: మచ్చుపహాడ్‌లో పాదయాత్రలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు



బచ్చన్నపేటలో..

స్టేషన్‌ఘన్‌పూర్: భారత రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత అని కాంగ్రెస్ పార్టీ శివునిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు నీల రాములు, జిల్లా నాయకుడు పోశాల కృష్ణమూర్తిపటేల్ అన్నారు. ఈనెల 14న అంబేడ్కర్ జయంతి రోజున కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జైబాపు, జై భీమ్, జైసంవిధాన్ కార్యక్రమానికి సంబంధించిన స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లిలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ కోసం ఏఐసీసీ, పీసీసీ పిలుపుమేరకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు చేపడుతున్న జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చెన్నూరి వెంకటేశ్వర్లు, బూర్ల ఉప్పలయ్య, గుర్రం కుమార్, షేక్ అమ్జద్‌పాషా, ఆరెళ్ళి అశోక్, జానీపాషా, బిక్షపతి, గుర్రం వెంకటేష్, హరనాథ్, చిరంజీవి, కొండ వేణు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని పరిరక్షించాలి

నర్మెట: జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ నినాదంతో డీసీసీ ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి, కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఆదివారం పాదయాత్ర చేపట్టాయి. ఇసుబాయితండా, లోక్యతండా, సూర్యబండతండా, మచ్చుపహాడ్‌లలో సాగిన పాదయాత్రలో రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామశాఖల అధ్యక్షుడు జండాను ఎగరవేసి ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ మోటి శ్రీనివాస్, నాయకులు భూక్య జయరాం, కూకట్ల చంద్రమౌళి, ఫరీదుల యాదయ్య, గొల్లపల్లి కుమారస్వామి, వంగభూపాల్‌రెడ్డి, బుర్రా రాజు, దేవులపల్లి భాగ్యలక్ష్మి, గొల్లపల్లి బాలచందర్, పురజ్ఞాపురం శ్రీధర్, బుర్రా నరేష్, లింగాల ప్రశాంత్, రాజ్‌కుమార్, ఇనుగాల రాజిరెడ్డి, కాసు విజయ, కొంపెల్లి భవాని, సుమన్, దేవ్‌సింగ్, నవీన్, పులి రేణుక, గొట్టె రాజశేఖర్ పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

జఫర్‌గఢ్: జై బాపు, జై బీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు మండల ఇన్‌చార్జ్ బెలిదే వెంకన్న, పార్టీ మండల అధ్యక్షుడు నూకల ఐలయ్య కోరారు. మండలంలోని తీగారం, సూరారం గ్రామాల్లో ఆదివారం ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అంబేడ్కర్ రచించిన రాజ్యాంగాన్ని కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం విచ్ఛిన్నం చేస్తుందన్నారు. కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఇందుకోసం ఏఐసీసీ, పీసీసీ పిలుపు మేరకు గ్రామాలలో జై బాపు, జై బీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయా గ్రామాల్లో జాతీయ జెండాలు, పార్టీ జెండాలను ఆవిష్కరించడంతోపాటు బైక్ ర్యాలీ నిర్వహించాలన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు గాదెపాక భాస్కర్, మాజీ సర్పంచ్ గోనే జైపాల్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ కలకోట అనిల్, గడ్డం రవీందర్, గోపాల్, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాదయాత్ర

బచ్చన్నపేట: జైబాపు, జై భీం, జై సంవిధాన్ నినాదంతో గంగాపురంలో ఆదివారం ర్యాలీ నిర్వహిచారు. దేశాన్ని.. ర్యాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఈసందర్భంగా పలువురు నాయకులు న్నారు. కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, ఇంచార్జి పూర్మ ఆగం రెడ్డి, నాయకులు ఇజ్జగిరి రాములు, క్రాంతి కుమార్ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలి



ఆవిర్భావ దినోత్సవంలో ఉపాధ్యాయులు

జనగామ రూరల్: ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రావు అన్నారు. యూటీఎఫ్ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో జెండాను ఆవిష్కరించారు. అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ అనే లక్ష్యాలతో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడానికి బాధ్యతాయుతంగా కృషి చేయాలి అన్నారు. బడిబాట కార్యక్రమం ద్వారా గ్రామాల్లో గడపగడపకూ వెళ్లి విద్యార్థులను పాఠశాలలో చేర్పించాలని అన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా పిల్లలకు విద్యనందిస్తూ బడులను బలోపేతం చేసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు హక్కులతోపాటు బాధ్యతలను నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్, మడూరి వెంకటేష్, కృష్ణ మూర్తి, శ్రీహరి, ఆగయ్య, శ్రీనివాస్, ఉప్పలయ్య, మహేష్, నర్సింహులు, రాజమల్లు, సయ్యద్, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మట్టల ఆదివారం



చిల్పూరు: ఊరేగింపులో పాల్గొన్న క్రైస్తవులు



దేవరుప్పుల బాలయేసు హైస్కూల్‌లో..

చిల్పూరు: చిన్నపెండ్యాల గ్రామంలోని గెత్సమనే ప్రార్థనా మందిరంలో మట్టల ఆదివారం ఊరేగింపు కార్యక్రమం బ్రదర్ జోసఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో చుక్క లింగయ్య, గడ్డమీది సురేష్, అశోక్, మచ్చ గణేష్ పాల్గొన్నారు.

బాలయేసులో..

దేవరుప్పుల : జెరూసలేములో యేసు క్రీస్తు ప్రవేశం పురస్కరించుకొని మండల కేంద్రంలోని బాలయేసు ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో ఆదివారం మట్టల పండుగ నిర్వహించుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవాల్లో ఫాదర్ జాన్ ముఖ్య అతిథిగా పాల్గొని పండుగ విశిష్టతను తెలిపారు. యేసు క్రీస్తు జెరూసలేములో ప్రవేశించిన దినాన్ని గుర్తించడానికి నాటి ప్రజలు ప్రకృతి వనమైన తాటి పత్రాలను తీసుకుని ఆయనను స్వాగతించారు. ఈ రోజును క్రైస్తవులు ఆధ్యాత్మిక ప్రాముఖ్యతగా భావిస్తారన్నారు. ఈ మట్టల పండుగను యేసు త్యాగం, ప్రేమను గుర్తు చేసుకుంటారన్నారు.

దుస్తుల పంపిణీ

నర్మెట: మండలకేంద్రంలోని దివ్యకారుణ్య అనాథ బాలల ఆశ్రమంలో కొలెపాక స్వామి పద్మ దంపతులు ఆదివారం ఈస్టర్ వేడుకలను నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం కేక్ కట్‌చేసి విద్యార్థులకు భోజనాలు, నూతన వస్త్రాలు అందజేశారు. ఈసందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సుప్రియ, సనీల్ తదితరులు పాల్గొన్నారు.

నేడు బీఆర్‌ఎస్ మండల విస్తృతస్థాయి సమావేశం

దేవరుప్పుల : మండల కేంద్రంలోని తిరుమల గార్డెన్‌లో నేడు ఉదయం బీఆర్‌ఎస్ మండల విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరవుతారని, మండల నాయకులు, ఆయా గ్రామాల బాధ్యులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

హనుమాన్ శోభాయాత్ర



యాత్రలో పాల్గొన్న భక్తులు

రఘునాథపల్లి: గబ్బెట గ్రామంలో శ్రీరామదాసు సేవాసొసైటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సిద్దేశ్వర్ ఆదేశాల మేరకు భజన భక్త మండలి ఆధ్వర్యంలో ఆదివారం శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో పులి రామాంజనేయులు, సుధాకర్, పెద్ద అంజయ్య, లక్ష్మయ్య, రవి, ఈశ్వరయ్య, జ్యోతి, వసంత పాల్గొన్నారు.